# తెలుగు వెలుగు

జూన్ 2013 వెల: ₹20



అంశాలపై అభ్యర్థికి పరిజ్ఞానం ఉండాలి.

**నువ్వు నాతో 'నువ్వు మంచి వాడివి' అని అన్నావు అనే ప్రత్యక్షానుకృతి వాక్యానికి, పరోక్షానుకృతి రూపం (ఇ)**

అ. నేను నీతోనే, మంచి వాడినని అన్నావు
ఆ. నువ్వు నాతో, నేను మంచివాడినని అన్నావు
ఇ. నువ్వు నాతో, నీవు మంచివాడవని అన్నావు
ఈ. నువ్వు నాతో, మంచివాడిగా ఉంటానన్నావు.

వాక్యాలకి సంబంధించి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా అడిగే అవకాశం ఉంది. వాక్యాల్లో భాగంగా వీటిపై దృష్టి సారించాలి.

* సామాన్య వాక్యం
* సంశ్లిష్ట వాక్యం
* సంయుక్త వాక్యం
* నామ్నీకరణం
* ప్రత్యక్షానుకృతి వాక్యం
* పరోక్షానుకృతి వాక్యం
* సకర్మక వాక్యం
* అకర్మక వాక్యం
* సామర్థ్యార్థక వాక్యం
* సందేహార్థక వాక్యం
* ప్రశ్నార్థక వాక్యం
* నిశ్చయార్థక వాక్యం
* విధ్యర్థక వాక్యం
* అనుమత్యర్థక వాక్యం

## బోధనా పద్ధతులు

తెలుగు బోధనాపద్ధతుల్లో భాగంగా అధ్యయనం చేయాల్సినవి.

* భాష
* మాతృభాష
* మాతృబోధన లక్ష్యాలు
* ఆంధ్రసాహితీ సంగ్రహం
* బోధనాభ్యసన ఉపకరణాలు
* భాషానైపుణ్యాలు
* ప్రణాళికారచన
* బోధనా పద్ధతులు
* మూల్యాంకనం
* వనరుల వినియోగం - సహపాఠ్య కార్యక్రమాలు

ఈ విభాగం నుంచి అనువర్తిత ప్రశ్నలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తెలుగు అకాడెమీ వారి డీఎడ్ తెలుగు బోధనా పద్ధతులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి 2012 పరీక్షలో అడిగిన ప్రశ్నల తీరు గమనిద్దాం.

**ఉపవాచకం నందలి భాషాస్థాయి ఈ విధంగా ఉండాలి(ఇ)**

అ. విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే కింది స్థాయిలో కానీ, చదువుతున్న తరగతి స్థాయిలోనైనా ఉండాలి.
ఆ. విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే పైస్థాయిలో కానీ, చదువుతున్న తరగతి స్థాయిలోనైనా ఉండాలి.
ఇ. విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే కింది తరగతి స్థాయి ఉండాలి.
ఈ. విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే పైతరగతి స్థాయిలో ఉండాలి.

**మొదట భాషలో గుర్తించిన ప్రధాన సామర్థ్యాలు, ఉపసామర్థ్యాలు క్రమంగా ఇలా ఉండాలి. (ఈ)**

అ. ప్రధాన సామర్థ్యాలు - 95, ఉపసామర్థ్యాలు - 9
ఆ. ప్రధాన సామర్థ్యాలు - 4, ఉపసామర్థ్యాలు - 80
ఇ. ప్రధాన సామర్థ్యాలు - 5, ఉపసామర్థ్యాలు - 90
ఈ. ప్రధాన సామర్థ్యాలు - 9, ఉపసామర్థ్యాలు - 95

తెలుగు పాఠ్యాంశాల చివర విశేషాంశాలపై ప్రత్యేక దృష్టి కోణంలో అభ్యసనం చేయాలి. సాహితీ ప్రక్రియలు, కవులు - రచనా విశేషాలు, వ్యాకరణ విజ్ఞానం, బోధనా పద్ధతులు అన్ని అంశాలకు సమాన ప్రాధాన్యతనిచ్చి అధ్యయనం కొనసాగించాలి. 'కాదేదీ ప్రశ్న కనర్హం' అనే విషయం గుర్తుపెట్టుకొని అభ్యసనం ప్రారంభించండి.

**- సాయి**

# సహజీవని



నా ఇంట్లో
ఆ మూల సజ్జపై ఉన్న స్థలం
కబ్జా చేసిందో పిచ్చుక
అంతేకాకుండా
ఏ రూపశిల్పిని సంప్రదించిందో కాని
రెమ్మలతో.. పుల్లలతో
చూడచక్కని గూడు కట్టుకుంది
నా అద్దాన్ని దాని అందం చూసుకోవడానికి
వాడుకుంటోంది
కిటికీ రాజమార్గంలోంచి
తోచినప్పుడు రావడం.. పోవడం
నా ఇల్లో పక్షి సత్రమైపోయింది
ఇప్పుడు దానికోసం ఎదురుచూసే
రెండు పిల్లలు కూడానూ..
ఇసంటా రమ్మంటే ఇల్లంతా నాదేననడం
ఇదేనేమో?
మొత్తం సంసారమే పెట్టేసింది
నిశ్శబ్దాన్ని ఇష్టపడే నాకు
వాటి కువకువలు ఇబ్బంది పెట్టేస్తున్నాయ్
ఇల్లు శుభ్రం చేస్తున్నప్పుడల్లా
గూటిని తీసిపారెయ్యాలనుకుంటాను..
కానీ ఎందుకో.. చేతులు రావు
అదేంటో..
ఇప్పుడిప్పుడే వాటితో సహజీవితానికి
అలవాటు పడుతుంటే
ముందు రెక్కలొచ్చిన పిల్లలు
ఎగిరిపోయాయి
తర్వాత నాలుగు రోజుల నుంచీ
తల్లి పిచ్చుకా గూటి గడప తొక్కలేదు
ఏమైందో పాపం!
బోసిపోయిన గూడు
నా మనసుని బోలు చేసింది!

**ప్రతాప వెంకట సుబ్బారాయుడు**
సికింద్రాబాద్, 93939 81918